18వ
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
మంగళవారం,8 ఏప్రిల్ 2025 8 పేజీలు

## ట్రాక్టర్ నడుపుతూ కొనుగోలు కేంద్రానికి
## ధాన్యాన్ని తీసుకొచ్చిన విప్ నాయకర్




**మొగల్తూరు, మేజర్‌న్యూస్ :**సాగు చేసే ప్రతీ రైతుకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ తెలిపారు.సోమవారం మొగల్తూరు ఆదర్శనగర్ కాలనీలో రైతు భరోసా కేంద్రం వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంబించి మాట్లాడారు. దాళ్వా పంట చేతికి వచ్చిన ప్రతీ రైతు దళారులను నమ్మకుండా నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చి ధాన్యాన్ని విక్రయించుకోవాలన్నారు. కామన్ రకం వరి క్వింటాళ్ళకు రూ.2,300లు, గ్రేడ్ వన్ రకానికి క్వింటాళ్ళకు రూ.2,320లు చప్పున 48గంటల్లోనే రైతు ఖాతాలో డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. చేలల్లో అరుతడి పంటగా సాగు చేసుకునే

- తరువాయి 2లో..

## గొప్ప వ్యక్తిత్వం గల నేత
# స్వర్గీయ యర్రా నారాయణస్వామి

- తాడేపల్లిగూడేన్ని చదువుల గూడెంగా తీర్చిదిద్దిన మహనీయుడు
- విగ్రహావిష్కరణలో కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ





**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ :** పెద్ద తాడేపల్లి శ్రీ వాసవి ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం మాజీ మంత్రి,సర్పంచ్ నుండి పార్లమెంట్ మెంబర్ వరకు పదవులు అలంకరించి నిస్వార్ధ ప్రజా సేవకుడిగా పేరు గాంచిన దివంగత నేత యర్రా నారాయణస్వామి విగ్రహాన్ని కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న భూపతి రాజు శ్రీనివాస వర్మ మాట్లాడుతూ స్వర్గీయ యర్రా నారాయణస్వామి గొప్ప వ్యక్తిత్వం గల మనిషి అని,చిరస్మరణీయుడు అన్నారు. పాతతరం, కొత్తతరం నాయకులకు యర్రా సుపరిచితం అన్నారు. ఉన్నతమైన ఆలోచనలు ఉన్న వ్యక్తి అని, విద్య తోనే అన్ని రకాల అభివృద్ధి జరుగుతుందని నమ్మిన వ్యక్తి యర్రాఅన్నారు. 2వేల సంవత్సరం 2వేల1వ సంవత్సరంలో ప్రారంభించిన అనేక ఇంజనీరింగ్ కాలేజీలు మూసివేయబడినప్పటికీ,దినదినాభివృద్ధి చెందిన వాసవి ఇంజనీరింగ్ కాలేజీ ఎంతో మందికి ఆదర్శం అన్నారు. సమాజాభివృద్ధి, ఆర్థిక అభివృద్ధి విద్య తోనే సాధించవచ్చు అన్నారు. అవసరాలు తీరాక మనిషిని గుర్తు పెట్టుకునే పరిస్థితి లేని కాలంలో 25 సంవత్సరాల క్రితం చేసిన సహకారానికి గుర్తుగా ఆయన పేరు మీద ఆడిటోరియం ఏర్పాటు చేయడం,ఆయన విగ్రహం ఏర్పాటు చేయడం వాసవి కాలేజ్ యాజమాన్య విజ్ఞతకు నిదర్శనం అన్నారు.ఈ సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పిస్తూ ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా జరిగిన సభకు కాలేజీ చైర్మన్ గ్రంధి సత్యనారాయణ అధ్యక్షత వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సంతగూడెంగా ఉన్న తాడేపల్లి గూడెంను చదువుల గూడెంగా తీర్చిదిద్దిన

- తరువాయి 2లో..



## రైతుల సంక్షేమమే
## కూటమి ప్రభుత్వ ధ్యేయం

ఉపసభాపతి రఘురామ,కేంద్రమంత్రి వర్మ



**పాలకోడేరు,మేజర్‌న్యూస్:** పాలకోడేరు మండలం గరగపర్రు గ్రామంలో ధాన్యంకొనుగోలు కేంద్రాన్ని సోమవారం కేంద్ర మంత్రి భూపతిరాజుశ్రీనివాస వర్మ, రాష్ట్ర అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్,ఉండిశాసన సభ్యులు కనుమూరి రఘురామ కృష్ణంరాజు ప్రారంభించారు. అనంతరం కేంద్ర, రాష్ట్ర, దాతల సహకారంతో ఏర్పాటు చేసిన ఆయుష్మాన్ భారత్ హెల్త్, వెల్నెస్ సెంటర్ (విలేజ్ క్లినిక్) ప్రారంభించారు ఈ సందర్భంగ రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ ఉండి శాసనసభ్యులు కనుమూరి రఘ రామకృష్ణంరాజు మాట్లాడుతు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రైతు సంక్షేమ ధ్యేయంగా రైతన్నకు అండగాఉంటున్నారనిఅన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలద్వారా ధాన్యాన్ని అమ్మిన వెంటనె 24 గంటల్లో రైతు

- తరువాయి 2లో..

## ఐదుగురు అంతర్ జిల్లా నిందితుల అరెస్ట్

- నగదు,బైక్‌లు స్వాధీనం
- ఏలూరుపాడు చెక్‌పోస్ట్ వద్ద దొరికిన దొంగలు





**భీమవరం,మేజర్‌న్యూస్ :** పశ్చిమ గోదావరి జిల్లాలోని ఆకివీడు,కాళ్ళ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన రెండు దొంగతనాల కేసుల్లో కీలక పురోగతి సాధించిన పోలీసులు, ఐదుగురు అంతర్ జిల్లా ముద్దాయిలను అరెస్ట్ చేశారు.ఈకేసుల్లో మొత్తం రూ.1.10 లక్షల నగదు,రెండు స్ప్లెండర్ మోటార్ బైకులు స్వాధీనం చేసుకున్నారు. జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి ఆదేశాలతో,పర్యవేక్షణలో ఆకివీడు సీఐ జగదీశ్వర రావు,ఎస్ఐ శ్రీనివాసరావు నేతృత్వంలో ప్రత్యేక క్రైమ్ బృందం ఏర్పాటు చేసి నిఘా పెంచింది. క్రైమ్ పార్టీ హెచ్‌సి 2204 ప్రకాష్,పిసి 777 విజయ్, పిసి 803ల సమిష్టిగానిర్వహించినఆపరేషన్‌లో నిందితుల ను సోమవారం కాళ్ళమండలం, ఏలూరుపాడు గ్రామం చెక్‌పోస్ట్ వద్ద

- తరువాయి 2లో..

## 11న నూజివీడు నియోజకవర్గంలో
## సిఎం చంద్రబాబు పర్యటన

పి4లో భాగంగా నిరుపేదలతో మాట్లాడే అవకాశం
- అధికారులందరూ నివేదికలు సిద్ధంగా ఉంచుకోవాలని కలెక్టర్ ఆదేశం

**నూజివీడు,మేజర్‌న్యూస్ :** నూజివీడు నియోజక వర్గంలో ఈనెల 11వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి వివిధ కార్యక్రమాలలో పాల్గొనవచ్చునని,ఈ దృష్ట్యా వివిధ శాఖల అధికారులందరూ తమశాఖలకు సంబంధించి అన్నివివరాలనుసిద్ధంగా ఉంచుకోవాలని జిల్లాకలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. నూజివీడు నియోజకవర్గంలో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయంలో సోమవారం అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈనెల 11వ తేదీన నూజివీడు నియోజకవర్గంలోవివిధ కార్యక్రమాలతో పాటు , పీ4 కార్యక్రమంలో భాగంగా నిరుపేద



కుటుంబాలను కలిసి వారి సమస్యలు తెలుసుకునే కార్యక్రమం, అనంతరం ప్రజావేదికలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించే అవకాశం ఉందన్నారు. గ్రామంలోని అత్యంత నిరుపేదల వివరాలు, వాటి సామజిక, ఆర్థిక పరిస్థితి,

- తరువాయి 2లో..

## డ్రైవర్ల సంఘం ఆధ్వర్యంలో

# మంచినీటి చలివేంద్రం ప్రారంభం




**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ప్రస్తుతం వేసవిలో రోజురోజుకీ ఉష్ణోగ్రతలు పెరుగుతున్నదృష్ట్యా ప్రజలు ఎండతీవ్రత నుండి ఉపసమనం పొందడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వవాహనాల డ్రైవర్ల సంఘం ఆధ్వర్యంలో జిల్లా కోర్టు సెంటర్ నందు మంచినీటి చలివేంద్రం సోమవారం ప్రారంభించారు. ప్రస్తుత వేసవిలో ఉష్ణోగ్రతలు అధికంగా ఉండే అవకాశం ఉందన్న వాతావరణశాఖ అధికారుల హెచ్చరికల దృష్ట్యా బయట ప్రాంతాలలో తిరిగే ప్రజలు వడదెబ్బకు గురికాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ తోట శ్రీనివాసరావు , ప్రధాన కార్యదర్శి ఎస్.ఎన్.వి.శ్రీనివాస్,అసోసియేటడ్ ప్రెసిడెంట్ జి.ఈశ్వర్ రావు,గౌరవఅధ్యక్షులు వైజిఎల్ నారాయణ,జిల్లావైస్ ప్రెసిడెంట్ డి.వేణు గోపాలస్వామి,రిటైడ్ ప్రెసిడెంట్ వై.నాగరాజు, రామాంజనేయులు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సహజ సేంద్రియ వ్యవసాయం...

# మానవాళి మనుగడకు భరోసా



**– జిల్లా జాయింట్ కలెక్టర్ నిషాంతి**

**అమలాపురం,మేజర్‌న్యూస్ :** సహజ సేంద్రియ వ్యవసాయం తోనే భూసార సంరక్షణ, ఆరోగ్య భద్రత తో పాటుగా మానవాళి మనుగడకు భరోసా ఉంటుందని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ నందు వ్యవసాయ ఉద్యాన మార్కెటింగ్ రైతు సాధికారత, మున్సిపల్, స్వచ్ఛంద సంస్థలు, డ్వాక్రా, మెప్మా రిసోర్స్ పర్సన్‌లు, రైతు బజార్ ఎస్టేట్ అధికారులు, దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులతో సేంద్రీయ ఉత్పత్తుల సాగు, మార్కెటింగ్, వినియోగంపై ఆమె సమీక్షించారు. పెరుగుతున్న ఆరోగ్య సమస్యలకు పరిష్కారం సహజ వ్యవసాయ పద్ధతుల ద్వారా పంటలను పండించడమే ఏకైక మార్గమని, భవిష్యత్తులో పెట్టుబడి రహిత ప్రకృతి సేంద్రియ పద్ధతిలో సాగును అవలంబిం చాలన్నారు. ప్రకృతి సేద్య విధానాలు ద్వారా సాగు క్షేత్రాలు చిన్న చిన్న కుటుంబాలలో టెర్రస్ గార్డెన్స్ పెంపకంపై స్వయంగా కంపోస్టును ఇంటిలోని తడి చెత్తతో తయారు చేసుకునే విధంగా ప్రోత్సహిస్తూ టెర్రస్ గార్డెన్సును పెంచడం ద్వారా ఆరోగ్యానికి ఎంతగానో మేలు చేసే కూరగాయలను పండించుకుని ఆరోగ్యవంతమైన జీవనాన్ని గడపాలని ఆమె ఆకాంక్షించారు. పట్టణ ప్రాంతాలలో తడి చెత్త వ్యర్థాలను కంపో స్టుగా రూపొందించుకొని ఆ కంపోస్టుతో టెర్రస్ గార్డెన్స్ పెంచుకునే గుడ్ ప్రాక్టీసెస్ అవలంబించే దిశగా రిసోర్స్ పర్సన్లు కృషి చేయాలని ఆదేశించారు. స్వచ్ఛంద సంస్థలు వీటి పెంపకానికి అనువైన సాంకేతికతను మెన్యూర్ తయారీ విధి విదానాలపై తగిన సహకారం అందిస్తారన్నారు. తద్వారా పట్టణాలలో వ్యర్థ పదార్థాలు తగ్గటమే కాకుండా ప్రజలకు నాణ్యమైన ప్రకృతి కూరగాయలు లభిస్తాయన్నారు. ప్రకృతి సహజ ఉత్పత్తులైన పంటలను రైతు బజార్లులో విక్రయించాలని సూచించారు. దేవాలయాలను ప్రసాదాలు ఉచిత భోజన ఏర్పాట్లలో పురుగు మందు అవశేషాలు రహిత సహజ ఉత్పత్తులను తప్పనిసరిగా వినియోగిం చాలని ఆదేశించారు. అయితే సాధారణ ఉత్పత్తుల కనీసం మద్దతు ధరల కంటే వీటిని 10శాతం అదనంగా ధర చెల్లించి కొనుగోలు చేయాలన్నారు. ప్రజలకు ఎదురయ్యే ఆరోగ్య సమస్యలన్నింటికీ సహజ వ్యవసాయమే దివ్యౌషధం అనే సందేశాన్ని విశ్వవ్యాప్తం చేయాలని సూచించారు. కంపోస్టింగ్ మరియు పంట మార్పిడి వంటి పద్ధతుల ద్వారా నేల ఆరోగ్యంగా ఉండి సేంద్రీయ పండ్లు, కూరగాయలు ధాన్యా లు, విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు వంటి అవసరమైన పోషకాలు సమృ ద్ధిగా ఉంటాయన్నారు. పోషకాలతో కూడిన ఈ ఉత్పత్తులలో ఆరోగ్య ప్రయోజనాలు మెండుగాఉండడంతోపాటు ఆరోగ్యం, పర్యావరణం వంటిబహుళ ప్రయోజనాలు ఓనగూరడంతోపాటుగా క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తాయన్నారు. ప్రభుత్వ శాఖలైన ఉద్యాన ఆత్మ, వ్యవసాయ రైతు సాధికార సంస్థ ఈ ఉత్పత్తులను విరివిగా ప్రోత్సహించి మానవ శ్రేయస్సుకు దోహదపడాలన్నారు. మున్సిపల్ అధికారులు టెర్రస్ గార్డెన్స్ యొక్కప్రాముఖ్యతపై విస్తృతంగా అవగాహన పెంపొందించాల న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బోసుబాబు, మార్కెటింగ్ అధికారిని కే.విశాలాక్షి, దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ వి.సత్యనారా యణ, రైతు సాధికార సంస్థ ప్రతినిధి శ్రీనివాస్, కృషివల సంస్థ ప్రతినిధి అడ్డాల గోపాల కృష్ణ, మున్సిపల్ కమిషనర్ కే.వి.వి. ఆర్.రాజు, రిసోర్స్ పర్సన్ పూర్ణిమ, భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 11న నూజివీడు నియోజకవర్గంలో

# సిఎం చంద్రబాబు పర్యటన

**మొదటిపేజి తరువాయి**

వారి ఆర్థిక పరిస్థితి మెరుగుపరిచేందుకు తీసుకోవలసిన చర్యలు, తదితర అంశాలపై నివేదికలు సిద్ధం చేయాలన్నారు.ఈ సందర్భంగా జిల్లాలో అమలు జరుగుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై వివరాలను ముఖ్యమంత్రి అడిగే అవకాశం ఉందని, కావున సంబంధిత శాఖల అధికారులందరూ తమతమ శాఖలకు సంబందించిన వివరాలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.బిసి లోన్లు పంపిణీ చేసేఅవకాశం ఉన్నందున సంబంధిత శాఖల అధికారులు లబ్ధిదారులను, రుణాల మంజూరు చెక్కులను సిద్ధం చేసుకోవాలన్నారు.

ముఖ్యమంత్రి విచ్చేసే గ్రామం, మండలంలకు సంబంధించి స్వర్ణాంధ్ర-2047కార్యాచరణ ప్రణాళికలను, స్థానిక సమస్యల వివరాలు, ఆయా ప్రాంతాల అభివృద్ధికి తీసుకోవాలని చర్యలు,తదితర వివరాలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. గ్రామంలో నిరుపేదలు,కులవృత్తుల వారి వివరాలు,వారిజీవన స్థితిగతుల సమాచారం సిద్ధం చేసుకోవాలన్నారు. అదేవిధంగా జిల్లా, నియోజకవర్గ స్థాయిలో స్వర్ణాంధ్ర విజన్ -2047కు సంబంధించి రూపొందించిన కార్యాచరణ ప్రణాళికలు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.

స్థానికంగా రైతులు, మామిడి ,తదితర ఉద్యానవన పంటలకు సంబంధించి వివరాలు, వాటి సాగు అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలపై నివేదికలు సిద్ధం చేసుకోవాలన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, నూజివీడు సబ్‌కలెక్టర్ స్మరణ్ రాజ్,జిల్లా పరిషత్ సీఈఓ కె. భీమేశ్వరరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ భాస్కర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ముక్కంటి, డిపిఓ కె. అనురాధ, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శ్రీలక్ష్మి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ నడుపుతూ కొనుగోలు కేంద్రానికి ధాన్యాన్ని తీసుకొచ్చిన విప్ నాయకర్

**మొదటిపేజి తరువాయి**

రైతులకు సబ్సిడిపై మినుము, పెసలు సరఫరా చేస్తున్నామని సాగుకు అవసరమయ్యే క్రిసీ ట్రాక్టర్లు.బ్యాటరీ స్పేయర్లు సబ్సిడిపై అందిస్తున్నట్లు ఆయన వివరించారు.సాగుకు అవసరమయ్యే యంత్ర సామాగ్రికి ధరఖాస్తులు చేసుకోవాలని ఆయన రైతులకు సూచించారు.ఈకార్యక్రమంలో మొగల్తూరు మండల అధ్యక్షుడు కొల్లాటిగోపికృష్ణ,నిప్పులేటి తారకరామా రావు, ఇంజేటి దానం,లక్కుబాబి,సర్పంచ్ పడవల మేరీ సత్య నారాయణ, ఉప సర్పంచ్ బోణం నర్సింహరావు, నీటి సంఘ ఉపాధ్యక్షుడు ముక్కుపుల్లయ్యనాయుడు, ముక్కుగిరి,వైస్ ఎంపీపీ కైలా సుబ్బారావు, ఏడిఏ అనిల్‌కుమారీ,తహసీల్దార్ రాజ్ కిషోర్, ఏవో అబ్దుల్ రహీమ్,రైతులు,ఆర్బికే సిబ్బంది,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గొప్ప వ్యక్తిత్వం గల నేత స్వర్గీయ యర్రా నారాయణస్వామి

**మొదటిపేజి తరువాయి**

మహనీయుడు యర్రా నారాయణస్వామి అనిఅన్నారు. 2వేల సంవత్సరంలో నాన్ ప్రాఫిటబుల్ సొసైటీగా వాసవి సొసైటీ ఏర్పడిందని, 18 మంది సభ్యులతోఈకాలేజ్ ఏర్పడిందన్నారు. 25సంవత్సరాలకు చేరుకుందన్నారు.కాలేజీ కార్యదర్శి చలంచర్ల సుబ్బారావు మాట్లాడుతూ వాసవీ ఇంజనీరింగ్ కాలేజ్ 25 సంవత్సరాల సిల్వర్ జూబ్లీకి ఎదగడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. యర్రా చేసిన సేవలుమరువలేనుఅన్నారు. శాసన సభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్‌మాట్లాడుతూ వాసవి ఇంజనీరింగ్ కాలేజ్ యాజమాన్యం సామాజిక బాధ్యతగా సమీప గ్రామాలైన పెద్ద తాడేపల్లి, రామన్నగూడెం గ్రామాలను దత్త తీసుకోవాలన్నారు. సిఎస్ఆర్ నిధులతో గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు.స్వర్గీయ నారాయణస్వామికృషితో తాడేపల్లి గూడెం ఎడ్యుకేషన్ హబ్‌గా తయారైంది అన్నారు. సమిష్టి కృషికి నిదర్శనం వాసవి ఇంజనీరింగ్ కాలేజ్‌అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపికన్వీనర్ఈతకోట తాతాజీ,పెదతాడేపల్లి సర్పంచ్ పోతుల అన్నవరం,యర్రానాయుడు స్వామి కుమారుడు యర్రా నవీన్,తణుకు శాసనసభ్యులు రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా విగ్రహశిల్పి దేవికారరాణి ఉడయార్‌ను సత్కరించారు.

## రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**మొదటిపేజి తరువాయి**

ఖతాల్లో డబ్బులు పడేవిధంగ మంచి చేసే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు.అనంతరం రైతులకు వ్యవసాయ పనిముట్లను అందచేశారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ డెల్టా నీటిసంఘ ఛైర్మెన్ కునాదరాజు మురళీ కృష్ణంరాజు ఉండి జనసేన ఇంచార్జి జుత్తుగ నాగరాజు సంబంధిత అధికారులు, కూటమి సభ్యులు పాల్గొన్నారు.

## ఐదుగురు అంతర్ జిల్లా నిందితుల అరెస్ట్

**మొదటిపేజి తరువాయి**

అరెస్ట్ చేసినట్లు భీమవరం డిఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ ఆర్.జి జయసూర్య విలేకర్ల సమావేశంలోతెలియజేశారు. ఆయన తెలిపిన వివరాలు ప్రకారం నిందితులుతిరుమాని కిశోర్,బొట్టా మౌళి కృష్ణంనాయుడు,దాసరి హరి ఏజాషువా, మైలా జాషువా వర్ష , పాకలపాటి నరేష్,మరో ఇద్దరు చైల్డ్ కాన్ఫ్లిక్ట్ విత్‌లా కింద అదుపులోకి తీసుకున్నామని నిందితులు రాత్రి ఒంటరిగా ప్రయాణించే వ్యక్తులను టార్గెట్ చేసి, బెదిరించి నగదు లాక్కోవడమే లక్ష్యంగా దాడులు జరిపేవారు. మార్చి రెండో వారంలో కొలనాపల్లి గ్రామంలో ఒక వ్యక్తి బ్యాగ్ నుంచి రూ.2 లక్షలు దొంగిలించగా, ఏప్రిల్ 4న మరో వ్యక్తిని చాకు చూపించి రూ.10వేలు అపహరించారు. నిందితుల వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న ఎపి16సిఎఫ్2745, ఎపి39ఎస్‌వి8299 నంబర్ల స్ప్లెండర్ బైకులు కేసులో భాగంగా అదుపులో తీసుకున్నారు.

# అర్జీలకు నిర్ణీత సమయంలో పరిష్కారం చూపాలి







**– అధికారులకు డిఆర్ఓ వి.విశ్వేశ్వరరావు ఆదేశం**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ( మీకోసం ) కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు, ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్,జిల్లా కలెక్టరు కార్యాలయం ఏవో యన్.వి.నాంచారయ్య, వివిధ శాఖల అధికారులు సంయుక్తంగా జిల్లా వివిధ మండలాలు నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా రెవిన్యూ అధికారి మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.

– ప్రజలు నుండి 333 దరఖాస్తులు : వీటిలో కొన్ని

– పెదవేగి మండలం రామశింగవరం గ్రామ నివాసి. దేవరపల్లి శ్రేయస్సి తండ్రి జోజిబాబు.పుట్టుకతో దివ్యాంగురాలు సదరన్ సర్టిఫికెటు ఇప్పించి పెన్షన్ మంజూరు చెయ్యాలని కోరారు.బుట్టాయగూడెం మండలం దొరమామిడి గ్రామ నివాసులు. సప్పా మణికంఠ,కాగిత ప్రదీప్ లు.మా గ్రామం ప్రధాన రహదారి ఆక్రమణకు గురైంది.విచారణ చేసి మాకు రహదారి నిర్మాణం చేసి ప్రజలకు వాడుకలోకి తీసుకురావాలని కోరారు. ముసునూరు మండలం గోగులంపాడు గ్రామ నివాసి. నున్నా శ్రీనివాసరావు. నాకు వృద్ధాప్య పింఛను మంజూరు చెయ్యండి.నిరుపేదను బ్రతుకుటకు ధారి చూపించండి. ద్వారతిరుమల మండలం పి.కన్నాపురం గ్రామ నివాసి. పి.భోగేశ్వర రావు.మా గ్రామంలో కనీస సదుపాయాలు కల్పించి,మా గ్రామ ప్రజల కష్టాలు తీర్చాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్డీవో అచ్యుత అంబరీష్,డియల్డివోఏ.బి.పి.వి.లక్ష్మీ,జిల్లా కలెక్టరు కార్యాలయం ఏవో యన్.వి.నాంచారయ్య, వివిధ శాఖల అధికారులు, రెవిన్యూ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిలో ఉరివేసుకుని మహిళ ఆత్మహత్య





**ముదినేపల్లి ,మేజర్ న్యూస్ :** ఇంటిలో ఉరివేసుకొని మహిళ ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన గ్రామాన్ని ఉలిక్కిపడేలా చేసింది. ముదినేపల్లి పోలీసుల కథనం ప్రకారం మండలంలోని వడాలి గ్రామానికి చెందిన గుండాబత్తిన తిరుపతయ్య కుమార్తె తనుశ్రీని రెండేళ్ల క్రితం అదే గ్రామానికి చెందిన బెజవాడ అనిల్ బలవంతంగా తీసుకువెళ్లి పెండ్లి చేసుకున్న సంఘటనపై కేసు నమోదు అయింది. అనంతరం 2024 అక్టోబర్ 21న ప్రేమ వివాహం చేసుకొని వడాలిలో కాపురం ఉంటున్నారు. ఈ మధ్యకాలంలో అనీల్ తమకు రూ.20వేలు అవసరమని తన భార్యని పుట్టింటికి వెళ్లి తీసుకురమ్మని గతంలో తనపై ఉన్న కేసులు రాజీ పడేలా చేయాలని వేధిస్తున్నాడని తండ్రిని వేడుకొని ఉదయం ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ మేరకు తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు డి.ఎస్.పి డి శ్రావణ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అండర్ 7 ఓపెన్ చెస్ పోటీలలో సాయి అయాన్‌కు ప్రథామ బహుమతి



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఈనెల 5వ తేదీన శ్రీ సరస్వతి విద్యా నిలయం ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో నిర్వహించిన అడ్‌హాక్ కమిటీ జిల్లా అండర్ 7 ఓపెన్ చెస్ ఛాంపియన్‌కు ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చెస్ పోటీలలో ప్రముఖ విద్యా సంస్థ సెయింట్ జోసెఫ్ దంత కళాశాల పనిచేస్తున్న కనకం బద్రి కుమారుడు కనకం పోష్నవ్ సాయి అయాన్ జిల్లా మొదటి బహుమతి పొందాడు. ఆయన జిల్లా తరఫున రాష్ట్రంలో పాల్గొంటారని చెస్ అసోసియేషన్ కన్వీనర్ వాసుదేవర తెలిపారు. క్రీడాకారుని,కోచ్ యోహాన్‌ని పలువురు అభినందించారు

# అక్రమ మద్యం - బెల్ట్ షాపులు అరికట్టక పోతే ఉద్యమం

**కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జుత్తిగ నరసింహ మూర్తి**




**నర్సాపురం, మేజర్‌న్యూస్ :**జిల్లాలో 5 వేలకు పైగా, రాష్ట్రంలో 70 వేలకు పైగా బెల్ట్ షాపులు,గోవా,యానాం నుండి వస్తున్న అక్రమ మద్యంను అరికట్టాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ కల్లు గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారంఎక్సైజ్ కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించారు. అనంతరం అధికారులకు వినతి పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జుత్తుగా నరసింహం మూర్తి మాట్లాడుతూరాష్ట్రంలో అక్రమ మద్యం వరదలా పారుతుంటే అరికటాల్సిన కూటమి ప్రభుత్వం ఏం చేస్తుందని ప్రశ్నించారు.తాటి కల్లు అమ్మకాలు లేకుండా మా బ్రతుకులను నాశనం చేస్తున్న బెల్టషాపులు వెంటనే అరికట్టాలని, కల్లుగీత కుటుంబాలను ఆదుకోవాలని, వృత్తి చేస్తున్న వారందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని , ఆయన డిమాండ్ చేశారు.బెల్ట్ షాపులు రాత్రి, పగలు అని తేడాలేకుండా రోడ్ ప్రక్కనే కుర్చీలు, టేబుల్స్ వేసుకొని యాద్దేశ్చగా అమ్ముతుంటే అరికట్టే ధైర్యం ప్రభుత్వనికి లేదా అన్నారు. ముఖ్యమంత్రి, ఎక్సైజ్ మంత్రి బెల్టు షాపులు నిర్వహిస్తే బెల్ట్ తీస్తామని చేసిన హెచ్చరికలు ఏమయ్యాయి? అని ప్రశ్నించారు. నరసాపురం ఏరియాలో మంచినీరు లేని గ్రామాలు ఎన్నో ఉన్నాయని, బెల్టు షాపులు లేని గ్రామం కానీ,మద్యం దొరకని గ్రామం కాని చూద్దామన్నా కనిపించక పోవడం విశేషం అన్నారు. సీతారామపురంలో ఒక బ్రాంది షాపులో అర్ధరాత్రి వరకు మద్యం అమ్ముతుండగా అటుగా వెళుతున్న మా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆగి ఈ టైం వరకు ఎందుకు అమ్ముతున్నారని మాట్లాడుతుండగా ఆ షాపు వారు మా నాయకుడి ని నిర్భందించి, సెల్ ఫోన్ లాగేసుకొని మాతో పెట్టుకుంటే శా ల్తీ లేపేస్తామని హెచ్చరించారంటే మద్యం సిండికెట్లు ప్రభుత్వాన్నే శాశించే పరిస్థితి వచ్చిందా అన్నారు. కల్లు అమ్మకాలు లేకుండా చేస్తున్న బెల్టు షాపులు రద్దు చేయకపోతే కలెక్టరెట్ వద్ద ధర్నా చేస్తామని హేచ్చరించారు.నరసాపురం డివిజన్ కార్యదర్శి, రాష్ట్ర ఉపాధ్యక్షులు బొక్క చంటి మాట్లాడుతూ రాష్ట్రములో ప్రభుత్వం మారింది కానీ విధానాలు మారలేదనిఅన్నారు. ప్రమాదంలో చనిపోయిన వారికీ, వికలాంగులకి తెలంగాణాలో ఇస్తునట్లుగా 10లక్షలు ఎక్సగ్రెషియో ఇవ్వాలన్నారు. అధరణ పథకం ద్వారా గీత కార్మికులకు సేఫ్టీ మోకులు, కల్లు తెచ్చుకునేందుకు మోటర్ సైకిల్స్ఇవ్వాలని విజ్ఞప్తి చేసారు ఈ సమావేశంలో పెచ్చేట్టి నరసింహారావు, గుబ్బలవెంకన్న, బొక్క సోమేశ్వరం, గుత్తుల కల్కిమూర్తి,పీతాని నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి సభ్యత్వం కార్డులు పంపిణీ



**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** స్థానిక శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు, మండల పార్టీ అధ్యక్షులు లంక సత్యనారాయణ ఆదేశాల మేరకు స్థానిక వైష్ణవి హోటల్ వద్ద నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు ఇమ్మడి రత్నాజీ ఆధ్వర్యంలో టిడిపి నూతన సభ్యత్వకార్డులను పలువురికి అందజేశారు.మండల వ్యాప్తంగా సుమారు 17 వేల నూతన సభ్యత్వం కార్డులను అందజేసినట్లు ఆయన తెలిపారు.సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ జిల్లా ఉపాధ్యక్షులు మల్లిపెద్ది వెంకటేశ్వరరావు, కూరాకుల బుజ్జి, మట్టపర్తి రూపేష్ కుమార్, గువ్వల మావుళ రావు, పెద్దింటి త్రిమూర్తులు, అందుగుల రాములు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం

**ప్రతి ఒక్కరూ రక్త దానానికి ముందుకు రావాలి : జిల్లా కలెక్టర్**






**ఏలూరు,మేజర్‌న్యూస్ :** రక్తదానం ప్రాణదానంతో సమానమని, ప్రతీ ఒక్కరూ రక్తదానమునకు ముందుకు రావాలని జిల్లా కె.వెట్రిసెల్వి పిలుపునిచ్చారు. స్థానిక జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీలో సోమవారం రక్తదాన శిబిరాన్ని జ్యోతి వెలిగించి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో క్షతగాత్రులకు రక్తం ఎంతో అవసరమవుతుందని, దాతల నుండి సేకరించిన రక్తాన్ని వారికి అందించి ఎంతో మంది ప్రాణాలను కాపాడుతున్నారన్నారు. ప్రతీ ఒక్కరూ వారి పుట్టినరోజు, పెళ్లిరోజు వంటి సమయాలలో రక్తదానం చేయడం ఒక అలవాటుగా చేసుకోవాలన్నారు. రక్తదాన శిబిరానికి రక్తదానం చేసేందుకు వందలాది మంది యువకులు రావడం అభినందనీయమన్నారు. ఒకరి రక్తదానం ద్వారా 6 గురి వ్యక్తులను ప్రాణాపాయం నుండి కాపాడవచ్చన్నారు. రక్తం నుండి ప్లాస్మా, ప్లేట్ లెట్లు, ఎర్ర,తెల్ల రక్త కణాలు వంటి కంపోనెంట్లు అందించవచ్చన్నారు.జిల్లా సహకార అధికారి ఏ.శ్రీనివాస్ మాట్లాడుతూ 2025 సంవత్సరాన్ని ఐక్యరాజ్యసమితి “అంతర్జా తీయ సహకార సంవత్సరం”గా ప్రకటించిందని,ఈ కార్యక్ర మంలో భాగంగా మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించామన్నారు. కార్యక్రమంలో డా.ప్రసాదరావు, డిసిఎంఎస్ బిఎం వి.ఎస్. కృష్ణమోహన్, సిబ్బంది సుధాకరరావు, ప్రభృతులు పాల్గొన్నారు.

## ఆరోగ్యంగా ఉండటానికి శారీరక వ్యాయామం అవసరం: డాక్టర్ మాధవి



**పెదవేగి,మేజర్‌న్యూస్ :**ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే కొన్ని నియమాలను పాటించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పెదవేగి పిహెచ్సి వైద్యాధికారిని డాక్టర్ మాధవి పేర్కొన్నారు. సోమవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకొని పీహెచ్సీ సిబ్బంది ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉండాలంటే కొన్ని దురాలవాట్లకు దూరంగా ఉండటంతో పాటు ప్రతి ఒక్కరికి వ్యాయామం కూడా ఎంతో అవసరమని ఆమె తెలిపారు. ముఖ్యంగా ఈ సంవత్సరం తల్లి బిడ్డల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని, అలాగే సమాజంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యం గా ఉండడం వల్ల వ్యాధుల బారిన పడకుండా ఉండవచ్చునని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ రోజ్ మేరీ, సూపర్వైజర్ రమేష్, పి హెచ్ ఎన్ నాగమణి, హెచ్ వి యామిని, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్టీసీలో చిన్న ఉద్యోగులపై వేధింపులు సరికాదు

- వైసీపీ వాసన ఇంకా పోలేదు
- 80 కొత్త సర్వీసులు నిలిచిపోవడానికి అధికారుల నిర్లక్ష్యమే కారణం
- విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు




**ఏలూరు,మేజర్ న్యూస్ :** ప్రజా రవాణా సంస్థ ఆర్టీసీలో చిన్న స్థాయి ఉద్యోగులు, కార్మికులు సంపద సృష్టిస్తున్నా, వారిపై ఉన్నతాధికారులు వేధింపులకు పాల్పడటం సరికాదని ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు అన్నారు. సోమవారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్టీసీపై వస్తున్న ఆరోపణలను ఖండించిన ఆయన,గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఉన్న అధికారులు ఇంకా ఆ పదవుల్లో కొనసాగుతుండటం వల్లే ఈ విధమైన సమస్యలు వస్తున్నాయని తెలిపారు.'ఆర్టీసీ సంస్థ బలంగా ఉంది. జనవరిలోనే కొత్తగా 80 బస్సులు రోడ్లపైకి రావాల్సి ఉండగా, రవాణా శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్ల అవి ఇప్పటికీ డిపోలకే పరిమితమయ్యాయి' అని అన్నారు. ఆర్టీసీలో నష్టాలకు కారణమైన వారు గత ప్రభుత్వంలో పనిచేసిన కొంతమంది అధికారులు అని ఆరోపించిన ఆయన, 'విజిలెన్స్ డిపార్ట్మెంట్‌కు ఐపీఎస్ అధికారిని నియమిస్తే సంస్థ మరింత నాణ్యతగా ముందుకు పోతుంది' అని అభిప్రాయపడ్డారు. ఆర్టీసీ వర్క్‌షాపులు,స్టోర్స్,ఇతర విభాగాల్లో విజిలెన్స్ నిఘాను పెంచాలని సూచించిన ఆయన, జోనల్ చైర్మన్‌గా తాను స్వయంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తానని వెల్లడించారు. గత ప్రభుత్వం హయాంలో ఆర్టీసీ స్థలాలను తక్కువ ధరలకు కేటాయించడం, అవినీతి కొనసాగించడం పై తీవ్ర విమర్శలు చేశారు.'సాధారణ కార్మికులపై వేధింపులకు పాల్పడే అధికారులపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.సంస్థను ఆదుకోవాలంటే, వారి శ్రమను గౌరవించాలి' అని రెడ్డి అప్పలనాయుడు అన్నారు.

## ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. జి.గీతాబాయి



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్ అద్దాల ప్రతాప్ కుమార్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవ కార్యక్రమం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి.గీతాబాయి మాట్లాడుతూ ఆరోగ్యకరమైన ప్రారంభం ఆశాజనకమైన భవిష్యత్తుతో ప్రతి ఒక్కరు కూడా ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని అలాగే మాతృ మరణాలను శిశు మరణాలను తగ్గించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని. అని ఆరోగ్య కార్యక్రమాల పట్ల శ్రద్ధ వహించి జిల్లాలో ప్రథమ స్థానంలో నిలవాలని కోరారు. రెవెన్యూ డివిజనల్ అధికారి దాసిరాజు మాట్లాడుతూ ప్రార్థించే పెదవులు కన్నా సాయం చేసే చేతులు మిన్న సూక్తితో మదర్ తెరిసాను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరు వైద్య సేవలు అందించాలని సిబ్బందికి తెలియజేశారు.

రోటరీ డిస్ట్రిక్ట్ అసిస్టెంట్ గవర్నర్ ముత్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని అలాగే తరచుగా వాడిన నూనెను నివారించాలని వీటి వలన క్యాన్సర్ బారిన పడకుండా రక్షింపబడతారని తెలిపారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మదర్ తెరిసా విగ్రహావిష్కరణ చేసి.మొక్కలు నాటి. ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఎద్ల దుర్గా కిషోర్. డాక్టర్ ఎం నవ్య జీవన్. డాక్టర్ భావన. డాక్టర్ క్రాంతి. గుడాల హరిబాబు.గ్రామ సర్పంచ్ చొప్పల రజిని. దగ్గులూరు సర్పంచ్ కనకబద్రం. పెన్మచ్చ సాయిరాజు. రోటరీ అధ్యక్షులు రావాడ సతీష్. జవ్వాజి కళ్యాణ్. ముత్తబత్తుల సత్యనారాయణ. గ్రామ పెద్దలు వేగేశ్న మురళి కృష్ణంరాజు. ఎం ఆర్ కే రాజు. పెన్మచ్చ సత్యనారాయణ రాజు. ఆకుల బ్రహ్మాజీ .ఆదూరి శ్రీను. కుడకా కోటి.ఆకుల చిన్ని. ఎంఎల్‌హెచ్‌పిలు. ఏఎన్ఎంలు. హెల్త్ అసిస్టెంట్లు. ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న టైలర్‌కు రూ.15వేలు ఆర్థిక సహాయం



**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** మండలంలోని తిరుమలంపాలెం గ్రామానికి చెందిన షేక్ పెంట సాహెబ్ టైలర్ వృత్తి చేస్తూ జీవనం సాగిస్తున్నారు.ఇటీవల కాలంలో అనారోగ్యంతో బాధపడుతూ మంచానికే పరిమిత మయ్యారు. విషయం తెలుసుకున్న ఆంధ్రప్రదేశ్ టైలర్స్ రచ్చబండ గ్రూపు, ఏలూరు జిల్లా టైలర్స్, కలిసి ద్వారకాతిరుమల రచ్చబండ గ్రూప్ ద్వారా 15 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని ఆయనకు అందించి వారి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని కల్పించారు. టైలర్స్ యూనియన్‌లో ఎవరికి ఏ ఆపద వచ్చినా మేము ఉన్నామని సీనియర్ టైలర్ నెల్లటూరు సత్యనారాయణ తెలిపారు.

ఈ కార్యక్రమంలో దొడ్డి నాగేశ్వరరావు, సైడ్ సలీం, జంగం లక్ష్మణరావు, గుడివాడ అంజలీదేవి, వర్దినీడి రంగ నాగలక్ష్మి, టైలర్ దుర్గ ఎండపల్లి శ్రీనివాసరావు, గ్రామ కుట్టు మిషన్ రచ్చబండ యూనియన్ సభ్యులు ఉన్నారు.

# నిలిచిపోయిన లారీని నెట్టి ట్రాఫిక్ క్లియర్ చేసిన ఎమ్మెల్యే

- చింతమనేని ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థులు

**హనుమాన్ జంక్షన్ / పెదవేగి,మేజర్ న్యూస్ :** కృష్ణా జిల్లాలో రహదారిపై సాంకేతిక కారణాల వల్ల నిలిచిపోయిన భారీ లోడ్ లారీని పలువురితో స్వయంగా తోసి ట్రాఫిక్‌ను క్లియర్ చేసిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్. కృష్ణాజిల్లా బాపులపాడు మండలం ఆరుగొలను గ్రామ సమీపంలోని రహదారిపై సోమవారం ఉదయం సాంకేతిక కారణాలవల్ల భారీ లోడ్ తో వెళ్తున్న లారీ నిలిచిపోయింది. అయితే రహదారిపై బస్సుల్లో,ఆటోల్లో ప్రయాణిస్తున్న స్కూల్ విద్యార్థులకు,ఉద్యోగస్తులకు,ప్రజలకు ఎంతోమందికి లారీ రహదారిపై అడ్డంగా నిలిచి పోవడంతో తీవ్ర అసౌకర్యం కలిగింది. ఇదే సమయంలో గుడివాడలో జరుగుతున్న ఒక కార్యక్రమంలో ఎల్గొని తిరిగి దుగ్గిరాల వస్తున్న ఎమ్మెల్యే చింతమనేని భారీ లోడ్ లారీ అర్ధాంతరంగా నిలిచిపోవడంతో రోడ్డుపై తీవ్ర ఇబ్బందులు పడుతున్న విద్యార్థులను, ప్రజలను గమనించారు. వెంటనే వారి సమస్యను పరిష్కరించడం కోసం స్వయంగా ఎమ్మెల్యే చింతమనేని ఆయన అనుచరులతో కలిసి రంగంలోకి దిగారు. లారీ డ్రైవర్‌తో మాట్లాడి తాము సహాయం చేస్తామని, లారీని పక్కకు తీసుకురావాలని తెలిపారు. దీంతో రహదారిపై



నిలిచిపోయిన లారీను డ్రైవర్ స్టీరింగ్ ఆపరేట్ చేస్తూ ఉండగా, తన అనుచరులతో కలిసి ఎమ్మెల్యే పక్కకు నెడుతూ ట్రాఫిక్‌కి ఇబ్బంది లేకుండా పక్కకు తప్పించారు. ఈ సందర్భంగా ప్రజలకు ఒక సేవకునిగా మారి ట్రాఫిక్‌ని క్లియర్ చేసినందుకు స్థానిక గ్రామస్తులతో పాటు స్కూల్ బస్సులో ప్రయాణిస్తున్న విద్యార్థులు చింతమనేనికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఏలూరు నగరాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దాలి : ఎమ్మెల్యే బడేటి చంటి



**ఏలూరు,మేజర్ న్యూస్ :** నగరంలో శానిటేషన్ ,మురుగు డ్రైన్లు క్లీనింగ్ ,రోడ్లు పరిశుభ్రంగా ఉంచుటకై సోమవారం 5,6,7 డివిజన్ల ఉన్నటువంటి సానిటరీ వర్కర్స్ సానిటరీ ఇన్స్పెక్టర్లు డ్రెయిన్స్ వర్కర్లు, రోడ్డు క్లీనర్స్ సచివాలయం సిబ్బందితో సమీక్ష నిర్వహించి వర్కర్స్‌కి నగరం పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) సూచించారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు,స్టేట్ మాల కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు, మాజీ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ బొద్దాని శ్రీనివాస్,నగర కమిషనర్ భాను ప్రతాప్, ఎం.హెచ్.ఓ,టిడిపి నాయకులు అమరావతి అశోక్,స్థానిక టిడిపి ఇన్చార్జ్ రాజా మురళి,స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టూ టౌన్ ఇన్స్పెక్టర్‌గా కడియాల అశోక్



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏలూరు టూటౌన్ ఇన్స్పెక్టర్‌గా కడి యాల అశోక్ నియమి తులయ్యారు. సోమవారం ఆయన ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు.

## సిపిఎం జిల్లా కార్యదర్శి ప్రకటనలో పేర్కొన్నవి అవాస్తవాలు

- 2 నెలల క్రితమే పార్టీకి రాజీనామా : కిషోర్,జగన్నాథం

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** సి.పి.ఎం. జిల్లా కార్యదర్శి ప్రకటనను తీవ్రంగా ఖండిస్తున్నామని సిపిఐలో చేరిన పి.కిషోర్,జగన్నాథం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మేము 2 నెలల క్రితం ఫిబ్రవరి 11వ తేదీన పార్టీకి రాజీనామా చేస్తే ఇప్పుడు సిపిఎం నుండి తొలగిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఏ రవి ప్రకటించడం విడ్డూరంగా ఉన్నదని అన్నారు. ఆయన ప్రకటనలో పేర్కొన్నవి పూర్తి అవాస్త వాలన్నారు. మేము సిపిఐ పార్టీలో చేరినందున మాపై ఇటువంటి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. అక్కడ కొంతమంది నాయకులు మహిళల పట్ల అనైతిక పనులకు పాల్పడు తున్నారని, ఆ తప్పులను తాము ఎత్తి చూపినందుకు మాపై ఇటువంటి ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. మాపై చేసిన లేనిపోని ఆరోపణలపై పార్టీ రాష్ట్ర కంట్రోల్ కమిషన్‌కు ఫిర్యాదు చేసిన వివరాలు కూడా తమ వద్ద ఉన్నాయని తెలిపారు.

## పరిశుభ్రత, పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం





**ఏలూరు,మేజర్ న్యూస్ :** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ,జిల్లా ప్రధాన న్యాయమూర్తి (ఎఫ్.ఎ.సి) వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ సోమవారం 'ప్రపంచ ఆరోగ్య దినోత్సవం' సందర్భంగా పోణంగి రోడ్డు,వివిఆర్ గార్డెన్స్ నందు ఉన్న రవితేజ చిల్డ్రన్ హోమ్‌ను సందర్శించారు.ఈ సందర్భంగా రత్న ప్రసాద్ మాట్లాడుతూ పరిశుభ్రత, పౌష్టికాహారం,సమయపాలన పాటించడం వలన సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చు అని, పౌష్టికాహారాన్ని తీసుకోవడం వల్ల వ్యాధి నిరోధక శక్తిని పెంచుకోవచ్చని, కాలానుగుణంగా వచ్చి రోగాల నుండి బయటపడవచ్చని సూచించారు.ప్రస్తుత సమాజం వివిధ రకాల వైరస్‌ల వల్ల ఇబ్బంది పడుతు న్నారని కావున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది రత్నరాజు చిల్డ్రన్ హోమ్ సూపరింటెండెంట్ ఐ.రాజు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్, బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహాలను పునఃనిర్మాణం చేయాలి

మాదిగ సంక్షేమ పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షులు తెన్నేటి సురేష్ మాదిగ

నరసాపురం,మేజర్‌న్యూస్ :పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో ఉన్న అంబేద్కర్, బాబు జగజ్జీవన్ రాం ల విగ్రహాలను పునః నిర్మాణం చేయాలని మాదిగ సంక్షేమ పరిషత్ ఆంధ్ర ప్రదేశ్ (ఎమ్.ఎస్.పి) వ్యవస్థాపక అధ్యక్షులు తెన్నేటి సురేష్ మాదిగ సోమవారం ఆర్డిఓ దాసి రాజుకు వినతి పత్రం అందించారు. ఇటీవల రహదారుల విస్తరణలో భాగంగా డా" బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం పల్లం అవడం వలన ఎత్తు పెంచవలసిన అవసరం ఉందని అంతేకాకుండా పక్కనే అసంపూర్తిగా నిర్మాణం మధ్యలో నిలిచిపోయిన స్వతంత్ర సమరయోధుడు, సంఘసంస్కర్త భారత మాజీ ఉప ప్రధాని డా" బాబు జగజ్జీవన్ రాం విగ్రహమును, ఇద్దరూ దేశానికి చేసిన సేవలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి రెండు విగ్రహములను ఒకే చోట పునఃనిర్మానం చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతి పత్రం అందించారు. ఈ వినతిని సోషల్ వెల్ఫేర్ డిపార్ట్ మెంట్‌కు పంపుతున్నట్టుగా ఆర్డీవో



తెల్పారు. ఈ వినతి పత్రాన్ని ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ శాఖకు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రికి, పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్కు, నరసాపురం పార్లమెంటు సభ్యునికి పంపనున్నట్టు, త్వరలో స్థానిక శాసనసభ్యులను, కాపు కార్పొరేషన్ చైర్మన్‌ను కలవనున్నట్లు మీడియాకు సురేష్ మాదిగ తెలిపారు.

## సీతారాంపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్ :**మండలంలోని సీతారాంపురం నార్త్ గ్రామ రైతు సేవ కేంద్రం నందు సోమవారం స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ చే మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించబడ్డాయి. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు మాట్లాడుతూ రైతుల కోసం ప్రభుత్వం అవలంబిస్తున్న నూతన విధానాలను అలాగే ఆధునిక పద్ధతులను ప్రతి ఒక్క రైతు వినియోగించుకుని లబ్ధి పొందాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నరసాపురం రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ దాసిరాజు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియను స్పష్టంగా రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ శ్రీమతి ఈదా అనిల్ కుమారి నర్సాపురం మండలం పరిషత్ అధ్యక్షురాలు మైలబత్తుల సోనీ,గ్రామ సర్పంచ్ పులపర్తి భ్రమరాంబికా, కల్వకొలను తాతాజీ,పులపర్తి ప్రతాప్ తహసిల్దారు ఐ వి వి సత్యనారాయణ,మండల వ్యవసాయ అధికారి ఎం సామ్యూల్ జాన్సన్, రైతులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు. క్షేత్రస్థాయిలో ధాన్యం పట్టుబడి జరుగుతున్న కల్లాలను సందర్శించారు.

## పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతికి నిరసనగా ర్యాలీ



**పాలకొల్లు, మేజర్‌న్యూస్:** పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పూలపల్లి వై జంక్షన్ నుండి భారీ ర్యాలీగా పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతికి నిరసనగా పాస్టర్ సనమండ ఎబినేజర్ సారధ్యంలో పెద్ద ఎత్తున మహిళ లు,క్రైస్తవ సోదరులు ర్యాలీలో వేలాది సంఖ్యలో పాల్గొన్నారు, ప్రవీణ్ పగడాల మృతిపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ రూబెన్, సనమండ రేణు బాబు, సనమండ మూర్బాబు, ఖండవల్లి వాసు, ఉచ్చుల స్టాలిన్, పసుపులేటి రాజేష్ ఖన్నా, తదితరులు పాల్గొన్నారు,

## పేదరికం తగ్గించేందుకే ఉపాధి హామీ పథకం



**కలిదిండి/కైకలూరు,మేజర్‌న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు వలసలు తగ్గించి రైతాంగ సమస్యలను పరిష్కరించేందుకు ఒక వరం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అని రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అంద్రాజు శ్రీనివాస్ రావు అన్నారు. కలిదిండి మండలం మట్టగుంట గ్రామంలో 2025-2026 సంవత్సరానికి గాను ప్రతిపాదించిన పనులను సోమవారం కూటమి నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ఉపాధి కల్పించేందుకు పేదరికం తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మంచి పథకం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అని తెలిపారు. ఈ పథకాన్ని ఉపయోగించుకుని ప్రజలందరూ ఉపాధి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తిరుమాని పాండురంగారావు. ఉప సర్పంచ్ కోకా సుజాత. మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బళ్లా రాజు. దున్నా సత్యనారాయణ. కొల్లాటి గోకనేశ్వర రావు. ఫీల్డ్ అసిస్టెంట్ కొల్లాటి సత్యనారాయణ. తదితరులు పాల్గొన్నారు.

# జగన్నాధపురంలో ఉచిత వైద్య శిబిరం




పెదవేగి,మేజర్‌న్యూస్ :ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం పెదవేగి మండలం జగన్నాధపురం గ్రామంలోమొండలేజ్ కంపెనీ వారి ఆర్థిక సహాయంతో ఏలూరులోని వంగాయగూడెంలో గల గుడ్ సమారిటన్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి విచ్చేసిన ప్రజలను ఉద్దేశించి సిడిపిఓ విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఆరోగ్యం ఎంతో ముఖ్యమని, ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆమె అన్నారు. అంతేకాకుండా ప్రభుత్వం వారు గర్భిణీలు, బాలింతలతోపాటు చిన్నారులకు ఆరోగ్యవంతంగా ఉండడానికి పౌష్టికాహార సరుకులను అందించడానికి పాటు అనేక సేవా కార్యక్రమాలను చేయడం జరుగుతుందని ఆమె అన్నారు. గుడ్ సమారిటన్ హాస్పిటల్ వైద్యురాలు నిహారిక మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆహారం తీసుకునేటప్పుడు సమయపాలన పాటించడంతోపాటు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ పిఆర్ఓ వినీత్, మొండలీస్ ఎగ్జిక్యూటివ్ అయాన్ బాబు, ఆప్రో సంస్థ జిల్లా అధికారి సురేష్, అంగన్వాడి సూపర్వైజర్ మేరీ బాయ్, గ్రామ కార్యదర్శి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నేత సుమన్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ముదునూరి



నర్సాపురం, మేజర్ న్యూస్ : రిటైర్డ్ తహసీల్దార్, మాజీ 20 వ వార్డు కౌన్సిలర్ వైస్సార్సీపీ జిల్లా ఐటీ వింగ్ జిల్లాకన్వీనర్ బుడితి సుమన్ కుమార్ లను వైయస్సార్ పార్టీ జిల్లా అధ్యక్షులు ముదునూరి ప్రసాదరాజు సోమవారం పరామర్శించారు. బుడితి సుమన్ తల్లి, రిటైర్డతాసిల్దార్ దిలీప్ కుమార్ భార్య ప్రమీల ఇటీవల మరణించారు. పట్టణంలోని వారి నివాసానికి వెళ్లి పరామర్శించిన ప్రసాదరాజు కుటుంబీకుల అందరిని కలిసి ధైర్యం చెప్పారు.ఆయన వెంట 20 వ వార్డు కౌన్సిలర్ వంగ కన్నా, రస్తుంబాధ వైస్సార్సీపీ అధ్యక్షులు దక్కుమాళ్ళ హేన్లీ తదితరులు ఉన్నారు.

## పారిజాత గిరి రోడ్డు నిర్మాణానికి గోకరాజు రూ.55లక్షల విరాళం



జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ : జంగారెడ్డిగూడెం గోకుల తిరుమల పారిజాత గిరి ఆలయ గిరి ప్రదక్షిణ రోడ్డు నిర్మాణం కోసం మాజీ ఎంపీ గోకరాజు గంగరాజు రూ.55 లక్షల విరాళం అందించారు.

## రైలు నుండి జారిపడి వ్యక్తి మృతి



**ఏలూరు,మేజర్ న్యూస్ :** నడుస్తున్న రైలు నుండి రాజమండ్రికి చెందిన అమలపు సోమరాజు (45) అనే వ్యక్తి జారిపడి మృతి చెందాడు. ఈ ఘటన భీమడోలు రైల్వే స్టేషన్ సమీపంలో సోమవారం చోటుచేసుకుంది.

## పి4 కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం -మండల టిడిపి నాయకులు



**ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన ఆగిరిపల్లిలో గల పొన్నం కళ్యాణం మండపంలో సోమవారం నిర్వహించిన టిడిపి మండల ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మండల కేంద్రమైన ఆగిరిపల్లి లో ఈనెల 11 వ తేదీన జరుగు పి 4 కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటున్నారని తెలిపారు. కావున నాయకులు ప్రతి గ్రామం నుండి జన సమీకరణ నిర్వహించి,ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ నూజివీడు నియోజకవర్గంటీడీపీ పరిశీలకులు ఎంవియస్ చౌదరి, మండల టిడిపి నాయకులు నెరుసు సతీష్,చిట్నేని శివరామకృష్ణ, ఎస్ ఎస్ బాబు, నక్కనబోయిన వేణు, ఆరేపల్లి శ్రీనివాసరావు,డొండపాటి ఏసు పాదం, పామర్తి నరసింహారావు, మాదల సత్యాకుమార్, తదితర టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గన్నారు.

# జర్నలిస్ట్ వెంకట్‌కు పలువురు ఘన నివాళులు





**ఉండి,మేజర్‌న్యూస్:** ఇటీవల కాలంలో అనారోగ్యంతో అకాల మృతి చెందిన ఉండి ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు, ఎన్టీవీ సీనియర్ రిపోర్టర్ ఆకుల వెంకటరావు (వెంకట్) మృతికి ఉండి మండల జర్నలిస్టుల ఆధ్వర్యంలో సంతాప సభ ఘనంగా నిర్వహించారు. సోమవారం ఉదయం ఉండి వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్వహించిన ఈ కార్యక్రమానికి డిసిసిబి మాజీ చైర్మన్, ఉండి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పివిఎల్ నరసింహారాజు, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి జుత్తిగ శ్రీనివాస్, ప్రముఖ పారిశ్రామికవేత్త ద్వారంపూడి నారాయణరెడ్డి తోపాటు పలువురు ప్రముఖులు పాల్గొని వెంకట్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీనియర్ రిపోర్టర్ ఆకుల వెంకట్ మృతి ఉండి మండల జర్నలిస్టులకు తీరని లోటు అని మీడియా రంగంలో వెంకట్ తనదైన ముద్ర వేశారని అన్నారు.

ఫోటోగ్రాఫర్ గా మండలంలో ప్రతి ఒక్కరికి సుపరిచితులైన వెంకట్ అనతి కాలంలోనే స్టూడియో ఎన్, ఎన్టీవీ రిపోర్టర్‌గా ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించేందుకు కృషి చేశారని కొనియాడారు. తోటి మిత్రుడు వెంకట్ మృతికి సంతాప సభ ఏర్పాటు చేసిన ఉండి మండలజర్నలిస్టులకు అభినందనలు తెలియజేశారు. పలువురు ఉండి మండల జర్నలిస్టులు మాట్లాడుతూ వెంకట్ తో తమకున్న అనుబంధాన్ని వివరిస్తూ స్నేహానికి వెంకట్ ఎక్కువ విలువ ఇచ్చేవాడని అటువంటి వ్యక్తిని కోల్పోవడం చాలా బాధాకరమని వెంకట్ కుటుంబానికి ఉండి మండల జర్నలిస్టులు ఎప్పుడు అండగా ఉంటారని వారు తెలియజేశారు. ఈ సంతాప సభలో ఏఎంసీ మాజీ చైర్మన్ సాగిరాజు సాంబశివరాజు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు నాగరాజు, జనసేన మండల పార్టీ అధ్యక్షులు యడవల్లి వెంకటేశ్వరరావు, జడ్పిటిసి రణస్థల కనకదుర్గ మహంకాళి, ఏడిద వెంకటేశ్వరరావు, ఎన్ఆర్‌పి అగ్రహారం సర్పంచ్ సురవరపు కనకదుర్గ వెంకటాచార్యులు, ఎన్ఆర్‌పి అగ్రహారం మాజీ సర్పంచ్ మునుకోలు సింహాచలం, ఉదయం ధ్వని ఎడిటర్ తోకల రాజేష్ బాబు,ధనుంజయ,శివనాగరాజు,ఉండి తహసిల్దార్ నాగార్జున, పాలకోడేరు ఎస్సై మంతెన రవివర్మ,ఉండి ఎంపీడీవో రవీంద్ర, మండల విస్తరణాధికారి చల్ల వెంకట సుదర్శన్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి బి.సంధ్య, రెవిన్యూ ఇన్స్పెక్టర్ రేవు కార్తీక్, ఉండి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సత్తి బ్రహ్మారెడ్డి, ఉపాధ్యక్షుడు రంగరాజు మాస్టర్,ఉండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిహెచ్ఓ ఆర్ కృష్ణకుమార్, ఎంపీటీసీ యువరాజు, కాయల వీర వెంకట సత్యనారాయణ (మట్టి బుజ్జి) ఎన్ ఆర్‌పి అగ్రహారం ఉప సర్పంచ్ ఎం.సత్యనారాయణ, ఎన్టీవీ రిపోర్టర్ వెంకట్ కుటుంబ సభ్యులు,ఆయన బంధువులు,స్నేహితులు, శ్రేయోభిలాషులు పలువురితో పాటు ఆకివీడు మండల జర్నలిస్టులు, కాళ్ల మండల జర్నలిస్టులు,భీమవరం జర్నలిస్టులు, ఉండి మండల జర్నలిస్టులు పాల్గొని వెంకట్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.

ఈకార్యక్రమంలో పాల్గొన్న వివిధపార్టీల రాజకీయ నాయకులకు, అధికారులకు, వెంకట్ కుటుంబ సభ్యులకు, స్నేహితులకు, శ్రేయోభిలాషులకు ఈ కార్యక్రమానికి సహకరించిన ఉండి మండల జర్నలిస్ట్ సభ్యులకు ప్రతిఒక్కరికి కార్యక్రమనిర్వహణ బాధ్యతలు తీసుకున్న బురిడీ సురేష్ బాబు, దుండి కృష్ణమోహన్,ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



# శ్రీ సీతారామస్వామి కళ్యాణ మహోత్సవంలో ఊంజలసేవ

ఏలూరు,మేజర్ న్యూస్ : స్థానిక 40వ డివిజన్ ఫ్రెండ్స్ యూనిటీ సెంటర్ శ్రీ రామ మందిరం వద్ద ఈ నెల 5వ తేదీ నుండి 3 రోజులు పాటు జరుగుతున్న శ్రీ సీతారామస్వామి కళ్యాణ మహోత్సవాలు ముగింపు కార్యక్రమంలో భాగంగా సోమవారం రాత్రి రామాలయం మండపంపై ఊంజలసేవ కార్యక్రమం జరుగుతుంది. ఆచార్యులు ద్వారకా ఆధ్వర్యంలో జరుగుతుంది. కార్యక్రమాల్లో ఆఖరి ఘట్టం ఊంజలసేవ ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యా.మూడు రోజులపాటు కళ్యాణోత్సవ కార్యక్రమాల్ని అత్యంత వైభవంగా నిర్వహించిన ఆచార్యులు తొమ్మిది మందిని కమిటీ పెద్దలు నూతన వస్త్రాలు తాంబూలంతో సత్కరించి వారి వద్ద నుండి ఆశీర్వచనాలు పొందారు.

# ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించిన కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ






ఉంగుటూరు, మేజర్ న్యూస్ : ఉప్పాకపాడు గ్రామంలో ఛత్రపతి శివాజీ సేవా సమితి ఆధ్వర్యంలో నూతన ఛత్రపతి శివాజీ కాంస్య విగ్రహాన్ని కేంద్ర భారీ పరిశ్రమలు ఉక్కు శాఖ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ ఆవిష్కరించారు. అనంతరం తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్, ఉంగుటూరు బిజెపి కన్వీనర్ శరణాల మాలతీరాణి పూలమాలలు వేశారు. అనంతరం కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించడం అదృష్టంగా భావిస్తున్నానని, ఓటమి ఎరుగని మహాయోధుడు అని భారతీయసంస్కృతి, సనాతన ధర్మం కోసం మొగాలాయిలతో పోరాటం చేసి మంచి పాలన అందించారని అన్నారు. గ్రామ ప్రజలు ఇచ్చిన వినతులు తీసుకొని గ్రామానికి కావలసిన మౌలిక సదుపాయల కల్పన కోసం స్థానిక శాసనసభ్యులు పార్లమెంట్ సభ్యుల సహకారంతో పూర్తి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు చౌటపల్లి విక్రమ్ కిషోర్, నగరపాటి సత్యనారాయణ, పెన్మాత్స రామచంద్రరాజు, చక్రవర్తి వర్మ, శోభారాణి, కాకిలేటి వెంకటేశ్వరరావు, వంజరపు దుర్గారావు, మాకా శ్రీనివాసరావు, ఇంటి మంగరాజు, కూటమి నాయకులు, కార్యకర్తలు, శివాజీ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## టిడిపి కార్యకర్తలను ఆర్థికంగా ఆదుకోవాలి

**- మంత్రి కొల్లు రవీంద్రకి**
**టిడిపి రాష్ట్ర నేత కొండపల్లి రవి వినతి**



**విజయవాడ/టి.నర్సాపురం,మేజర్‌న్యూస్:** రాష్ట్ర ఎక్సైజ్, భూగర్భగనుల శాఖా మంత్రి కొల్లు రవీంద్రని రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి,పశ్చిమగోదావరి జిల్లా బిసి విభాగాల కో ఆర్డినేటర్ కొండపల్లి రవి విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో సోమవారం మంత్రిని కలిసారు. ఈసంధర్భంగా రవి మాట్లాడుతూ గత ఐదేళ్ళ వైసిపి అరాచక పాలనలో కార్యకర్తలు అనేక కష్టాలు అనుభవించడమే కాకుండా ఆర్థికంగా చితికిపోయారని, అలాంటివారిని ఆదుకోవాల్సిన బాధ్యత తెలుగు దేశం పార్టీపై కూటమి ప్రభుత్వంపై వుందని వివరించారు. నియోజకవర్గాల్లో వున్న మైనింగ్ క్వారీలలో కార్యకర్తలకు ఆర్థిక భరోసా వుండేలా వారికి ఎంతోకొంత శాతం కేటాయించాలని కోరడం జరిగింది. కార్యకర్తలు ఆర్థికంగా బలంగా వుంటే పార్టీ బలంగా వుంటుందని తెలియజేయడం జరిగింది. ఈ విషయంపై ముఖ్యమంత్రితో మాట్లాడి తనవంతు బాధ్యతగా కార్యకర్తలకు అండగా నిలబడతానని మంత్రి రవీంద్ర హామీ ఇచ్చారు.

## ఆటో నగర్‌లో స్థలాలు కేటాయించాలి

**- ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశ్వరరావు**



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** అర్హులైన ఆటోమొబైల్ వృత్తిదారులకు ఆటోనగర్లో స్థలాలు కేటాయించాలని ఏఐటీయూసి జిల్లా ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ది ఏలూరు ఆల్ ట్రేడ్ ఆటోమొబైల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆటోనగర్లో స్థలాలు ఇవ్వాలని, ఏలూరు నగరంలో షెడ్లు నిర్వహించుకుంటున్నవారిపై మున్సిపల్ అధికారుల వేధింపులు ఆపాలని స్థానిక ఫైర్ స్టేషన్ సెంటర్ నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నగరంలో అన్ని అర్హతలు ఉండి ఆటోనగర్ ఏర్పాటు సమయంలో మాగంటి నాగభూషణం చేసిన అక్రమ అవకతవకల వల్ల స్థలాలు పొందని సుమారు 200 మంది ఆటోమొబైల్ వృత్తిదారులు నగరంలో అద్దె స్థలాలలో సొంత షెడ్లు నిర్వహించు కుంటూ జీవనోపాధి పొందుతున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మున్సిపల్ అధికారులు గత 10 రోజులుగా నగరంలో ఆటోమొబైల్ షెడ్‌లపై ఆంక్షలు విధిస్తూ ఏలూరు నగరంలో షెడ్లు నిర్వహించకూడదని తక్షణమే ఆటోనగర్‌కు తరలి వెళ్లాలని,వారు పని చేసుకునే ప్రదేశాలలో నోటీసు బోర్డులు ఏర్పాటు చేయడం హేయమైన చర్య అని అన్నారు. జిల్లా కలెక్టర్ వాస్తవాలు తెలుసుకోకుండా ప్రభుత్వం నుండి అన్ని అనుమతులు తీసుకొని షెడ్యూల్ నిర్వహించు కుంటున్న వారిపై వేధింపులు చేయడం సరికాదని ఆరోపించారు. యూనియన్ కన్వీనర్ ఉప్పులూరి హేమ శంకర్ మాట్లాడుతూ ప్రస్తుత కలెక్టర్ ఆ విషయాలను తెలుసుకొని ఆటోనగర్‌లో స్థలాలు కేటాయింపులు చేసిన మరుక్షణం ఏలూరు నగరంలో ఉన్న మెకానిక్ షెడ్లను ఆటోనగర్‌కు తరలించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొండాడ హరి నారాయణ మూర్తి,కొప్పిశెట్టి వెంకటపతి,కాటూరి శ్రీధర్,గ్రంధి నాగ రవి కిషోర్,మహబూబ్ షరీఫ్,పొన్న ధర్మరాజు,పాలకొండ శ్యాంప్రసాద్,కాదులూరి చంద్రశేఖర్, బొడ్డు సురేష్,కర్రి రామకృష్ణ, మెరుగు మాలరవికుమార్,ఆరేపరపురఘు,ఉప్పులూరి కేశవ రావు, నాయుడు నారాయణరావు,లక్కోజు నాగరాజు, మరకాల సందీప్,మోరు అమర్నాథ్, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కృషి

# స్మశాన వాటికల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత

**కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ**



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** స్మశాన వాటికల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ సోమవారం స్థానిక మారిశెట్టి ఫంక్షన్ ప్లాజాలో పత్రికా సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్మ మాట్లాడుతూ నరసాపురం పార్లమెంట్ నియోజకవర్గంలో సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఢిల్లీలో తమకు ప్రోటోకాల్ సమస్య కాదని, నిధులు సమీకరణ లక్ష్యంగా ప్రోటోకాల్ వదిలి తిరుగుతున్నామన్నారు. ఏడు నియోజకవర్గాల్లో స్మశాన వాటికల సమస్య అధికంగా ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో స్మశాన వాటికలకు చుట్టూ ప్రహరీ గోడల నిర్మాణం చేపడతామన్నారు. రోడ్లు, డ్రైన్లు నిర్మాణం కోసం ప్రత్యేక పథకాలు, నిధులు ఉన్నాయన్నారు. తాడేపల్లిగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్ కు, అదనపు భవనాలకు రెండు కోట్లు సి ఎస్ ఆర్ నిధుల ద్వారా పనులు చేపడతామన్నారు. భీమవరం పిప్పర రోడ్డుకు 100 కోట్లతో పనులు చేపడుతున్నామని, టెండర్లు పిలుస్తామన్నారు. ఎన్నికల ప్రచారంలో పడమర విప్పర్రు గ్రామ ప్రజలు కోరిన విధంగా 50 లక్షలతో రోడ్డును నిర్మించా మన్నారు. తాడేపల్లిగూడెం 24 వార్డులో స్మశాన వాటికను ఎలక్ట్రికల్ స్మశాన వాటిక ఏర్పాటు చేసేందుకు నిధులు మంజూరు చేస్తామన్నారు. కేంద్ర మంత్రి గట్కరి సహకారంతో నేషనల్ హైవేస్ నిధులతో కొన్ని రహదారులకు మరమ్మతులు చేపట్టా మన్నారు. తాడేపల్లిగూడెంలో వందే భారత్ రైలు ఆపేందుకు ప్రయత్నిస్తున్నావ న్నారు. కోవిడ్ సమయంలో ఎత్తివేసిన రైలు హాల్ట్ లు తిరిగి ఇవ్వాలని కోరామన్నారు. కొన్ని రైళ్ల హాల్ట్స్ పునరుద్ధరించాలని రైల్వే మంత్రిని కోరామన్నారు. ప్రభుత్వ విప్, శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ తాడేపల్లిగూడెం నియోజకవర్గంకు ప్రత్యేకంగా నిధులు కేటాయించాలన్నారు. సి ఎస్ ఆర్ ఫండ్స్ 200 కోట్లు మంజూరు చేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్ కు రెండు కోట్లు , పడమర విప్పర్రు రోడ్ నిర్మాణానికి 50 లక్షలు, బోడపాడు రోడ్డు నిర్మాణానికి 50 లక్షలు మంజూరు చేసిన పార్లమెంట్ సభ్యులు, కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మను అభినందించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ కన్వీనర్ ఈతకోట తాతాజీ, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కన్వీనర్. వలవల మల్లికార్జునరావు కూటమి ముఖ్య నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎలక్ట్రికల్ స్తంభాలు పునరుద్ధరణ



**చింతలపూడి,మేజర్ న్యూస్ :** చింతలపూడి మున్సిపాలిటీ పరిధిలో అకాల వర్షానికి ఎలక్ట్రికల్ స్తంభాలు,వృక్షాలు శనివారం జరిగినటువంటి ఈదురు గాలులకు నేలమట్టం అయ్యాయి. శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ ఆదేశాల మేరకు చింతలపూడి ఎలక్ట్రికల్ ఎడి వెంటనే స్తంభాలు పున నిర్మించి విద్యుత్ కు అంతరాయం లేకుండా చేశారు. వాటర్ సప్లై చేసే మోటర్లు కాలిపోయిన వాటిని వెంటనే వాటిని మరమ్మతులు చేసి ప్రజలకు ఎటువంటి అంతరాయం కలుగకుండా కృషి చేసిన ఏడీకి స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అధికారులు కృషి చేయాలి

**– అర్జీలు రీఓపెన్ కాకుండా పరిష్కార చర్యలు ఉండాలి**

**జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి**



**నూజివీడు,మేజర్‌న్యూస్ :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలు రీఓపెన్ కాకుండా వాటి పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జరిగిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తోపాటు ఎస్పి కె ప్రతాప్ శివ కిషోర్, జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, సబ్ కలెక్టర్ స్మరణ్ రాజ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ముక్కంటి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ భాస్కర్, కలిసి కలిసి అర్జీలు స్వీకరించారు. జిల్లాలో ఆయా ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అందిన అర్జీలను పరిశీలించి నిర్దేశించిన సమయంలోగా పరిష్కరించాలని అధికారులనుకలెక్టర్ ఆదేశించారు. జిల్లా శాఖాధికారులు వారి శాఖలకు సంబంధించిన అర్జీలను క్షుణంగా పరిశీలించి తమ సిబ్బందితో క్షేత్రస్థాయిలో నిశితంగా పరిశీలించి అర్హులైన వారి అర్జీలను నిర్ణీత గడువులోగా త్వరితగతిన పరిష్కరించేలా చర్యలుతీసుకోవాలన్నారు. పరిష్కారానికి వీలుగాని అర్జీలను అందుకు గల కారణాలను స్పష్టంగా దరఖాస్తుదారునికి తెలియజేయాలన్నారు

అందిన అర్జీలలో కొన్ని..నూజివీడు మండలం హనుమంతనిగూడెం గ్రామానికి చెందిన మంతెన వీరాస్వామి తనకు రైతు భరోసా కింద ఆర్థిక సాయం అందించాల్సిందిగా కోరగా, దరఖాస్తు పరిశీలించి పరిష్కరించాలని వ్యవసాయశాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. నూజివీడు కు చెందిన గోళ్ల వాసు తన దరఖాస్తులో నూజివీడు సుంకొల్లు బైపాస్ రోడ్డు నిమిత్తం తన భూమిని సేకరించారని పరిహారం ఇంకా అందించలేదని కోరారు. దరఖాస్తులకు పరిశీలించి వెంటనే చర్యలు తీసుకోవాలని రహదారుల భవనాలు శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. నూజివీడు మండలం వెంకటాయపాలెం చెందిన అనమాల గోవిందరావు తనకు తండ్రి ఆస్తిలో తన వాటాగా వచ్చిన భూమిలో మామిడి చెట్లు వేసుకున్నానని సదరు పంటకు నీరు అందకుండా తన సోదరులు అడ్డుకుంటున్నారని తన సమస్యను పరిష్కరించాల్సిందిగా కోరారు. విచారణ చేసి తకు చర్యలు తీసుకోవాల్సిందిగా తాసిల్దార్ను కలెక్టర్ ఆదేశించారు. ముసునూరు మండలం కాట్రేనిపాడు చెందిన రాపార్ల బాలకృష్ణ తన దరఖాస్తులో నాగార్జునసాగర్ ఎడమ కాలువ ఆయకట్టు లో తమ గ్రామానికి చెందిన ఇద్దరు రైతులకు పరిహారం అందించన కారణంగా కాలువ తవ్వకం పనులకు అంగీకరించడం లేదని, వారికి పరిహారం అందించి సాగునీటి సమస్య లేకుండా చేయాలని కోరగా దరఖాస్తుల పరిశీలించివెంటనే పరిష్కారంచర్యలు తీసుకోవాల్సింది ఇరిగేషన్ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ముక్కోళ్ళపాడు కు చెందిన జగ్గవరపు వెంకటరెడ్డి తన భూమిని ఫ్రీ హోల్డ్ భూమిగా గుర్తించి అడంగల్‌లో నమోదు చేసి పట్టాదార్ పాస్ పుస్తకం అందించాలని కోరగా, సమస్యను పరిశీలించి వెంటనే పరిష్కారం చర్యలు తీసుకోవలసిందిగా తహసీల్దార్‌ను కలెక్టర్ ఆదేశించారు. నూజివీడు మండలం హనుమంతుని గూడెంకి చెందిన కూరపాటి జమలయ్య తమ గ్రామంలో సిసి రోడ్లు డ్రైనేజీ సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కోరగా వెంటనే పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ్ ఎస్ఈ ని కలెక్టర్ ఆదేశించారు.కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ కె. భీమేశ్వరరావు, డిపిఓ కె.అనురాధ, డిసిఓ ఏ. శ్రీనివాస్, బీసీ కార్పొరేషన్ ఈడీ పుష్పలత, గృహ నిర్మాణ శాఖ పిడి సత్యనారాయణ, పౌరసరఫరాల సంస్థ జిల్లాల మేనేజర్ శ్రీలక్ష్మి, ఆర్ డబ్ల్యూఎస్ ఎస్సీ త్రినాథ్ బాబు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆక్వా రైతుల ఆందోళన

## పట్టించుకోని ప్రభుత్వమంటూ నిరసన

**అవసరమైతే క్రాప్ హాలిడేకు సిద్ధమని ప్రకటన**



**పాలకొల్లు, మేజర్‌న్యూస్ :**జై భారత్ క్షీర రామ ఆక్వా రైతు సంఘం ఆధ్వర్యంలో ఆక్వా రైతులు భారీ భాహిరంగ సభ నిర్వహించి, అనంతరం ధర్నా చేశారు. ఆక్వా రైతులు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నా ప్రభుత్వం కనీసం పట్టించుకోవడం లేదని ఆక్వా సంఘం అధ్యక్షుడు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాసెసింగ్ యూనిట్లు సిండికేట్ వ్యవస్థగా మారిపోయి రైతులను దోచుకుంటున్నారని, ముడి సరుకులు తగ్గినా ఫీడ్ రేటు తగ్గించడం లేదని, అమెరికాలో టాక్స్ విధించారని నెపంతో ఇక్కడ వెంటనే రేటు తగ్గించారని, ఆక్వారంగంపై కోట్ల మంది రైతులు ఆధారపడి ఉన్నారని వెంటనే ప్రభుత్వం ఈ సిండికేట్ వ్యవస్థ పై చర్యలు తీసుకుని, ముఖ్యమంత్రి, ఆ శాఖ మంత్రి వెంటనే కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి తెచ్చి రైతులకు మేలు చేయాలని కోరారు. కాని పక్షంలో రైతులు క్రాఫ్ హాలిడే ప్రకటిస్తారని ఆయన హెచ్చరించారు. సభను ఉద్దేశించి ఆక్వా రైతు మేడిది జాన్రాజ్, బోనం చినబాబు,కర్నేని గౌరు నాయుడు, రుద్రరాజు సత్యనారాయణం రాజు, గుంటూరు పెద్దిరాజు తదితరులు ప్రసంగించారు.

## అప్పల నాయుడుతో జనసేన నేత అమ్మిశెట్టి వాసు భేటీ



**ఏలూరు,మేజర్ న్యూస్ :** విజయవాడ ఆర్టీసీ కార్యాలయంలో జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడుని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి,విజయవాడ తూర్పు నియోజకవర్గం,విజయవాడ పార్లమెంటు సమన్వయకర్త అమ్మిశెట్టి వాసు మర్యాదపూర్వకంగా కలిశారు.

## జాతీయ రహదారుల్లో

## సమస్యల పరిష్కారానికి చర్యలు

**– ఎంపీ పుట్టా మహేష్ విజ్ఞప్తులకు**

**మంత్రి నితిన్ గడ్కరీ సమాధానం**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఏలూరు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని 216–ఏ, 16 జాతీయ రహదారుల్లో నెలకున్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ మంత్రి నితిన్ గడ్కరీ లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు. ఏలూరు జిల్లా భీమడోలు,కురెళ్లగూడెం,పూళ్ళ ,కైకరం,చేబ్రోలు, నారాయణపురం గ్రామాల సమీపంలో గుర్తించిన 7 బ్లైండ్ స్పాట్‌ల వద్ద ప్రమాదాల నివారణకు ఫ్లైఓవర్‌లు లేదా సబ్‌వేలు నిర్మించాలని, సీతంపేట వద్ద ఫ్లై ఓవర్,బాక్స్ కల్వర్టు,ఉంగుటూరు గ్రామంలో ఫ్లైఓవర్ నిర్మాణానికి విధులు మంజూరు చేయాలని ఎంపీ మహేష్ కుమార్ మార్చి 11న కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కలిసి విజ్ఞప్తి చేశారు. ఆయా సమస్యలతో కూడిన వినతి పత్రాలను కేంద్ర మంత్రికి అందజేశారు. ఎంపీ విజ్ఞప్తులకు సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ బదులిచ్చారు. వినతి పత్రంలో పేర్కొన్న సమస్యల పరిష్కారానికి అవసరమైన నిధులు మంజూరు అంశం ప్రభుత్వం పరిశీలనలో ఉందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఈ మేరకు లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు.